క్లుప్తంగా

అప్రమత్తతే నివారణ మార్గం



అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభిస్తున్న డీఎస్పీ షర్ఫుద్దీన్

ఆళ్లగడ్డ : అప్రమత్తంగా వ్యవహరించడం ద్వార చాలా వరకు అగ్నిప్రమాదాలను నివారించవచ్చని ఆళ్లగడ్డ డీఎస్పీ షర్ఫుద్దీన్ అన్నారు. స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఆదివారం ఫైర్ ఆఫీసర్ వీరారెడ్డి అధ్యక్ష్యతన అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ పోస్టర్లు ఆవిష్కరించారు. ప్రమాదాలు, విపత్తుల నివారణలో ఆ శాఖ సేవలు అమోఘమన్నారు.

సన్మానం

నంద్యాల(న్యూటౌన్): బిషప్ ఎన్నికల్లో విజయం సాధించిన నందం ఐజక్‌ను సంఘ కమిటీ సభ్యులు ఆదివారం పట్టణంలోని పరిశుద్ధ మత్తయ్య ఆలయంలో ఘనంగా సన్మానించారు. వినయ్‌సాగర్, ప్రేమ్‌నాథ్, నంద్యాల డయాసిస్ సెక్రటరీ స్టాండ్లీ విలయం పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



నంద్యాల(వ్యవసాయం): గుడిపాటి గడ్డలో వెలసిన అయ్యప్పస్వామి దేవస్థానంలో కేరళ రాష్ట్రం నూతన సంవత్సరం (విషు) వేడుకలను పురస్కరించుకొని ఆదివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి మూలవిరాట్‌కు ఉదయాన్నే పంచామృతాభిషేకాలు, క్షీరాభిషేకం, స్నపన తిరుమంజన సేవ జరిపించి ప్రత్యేకంగా అలంకరించి మహామంగళ హారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

వరి కోత మిషన్ దగ్ధం



యర్రగుంట్లలో కాలిపోతున్న యంత్రం

శిరివెళ్ల: యర్రగుంట్లలో ఆదివారం వనికినిదిన్నెకు చెందిన చిన్న పుల్లయ్యకు చెందిన వరి కోత మిషన్ దగ్ధమైంది. యంత్రాన్ని బస్‌స్టాప్ సమీపంలోని ఖాళీ ప్రదేశంలో నిలిపి ఉంచగా.. సమీపంలోని వరి గడ్డి కుప్ప నుంచి మంటలు వ్యాపించి పూర్తిగా కాలిపోయింది. ప్రమాదంతో రూ. 25 లక్షలు నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు. సంఘటనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

అ'పూర్వ' సమ్మేళనం



కలుసుకున్న పూర్వపు విద్యార్థులు

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని హోలీ క్రాస్ బాలికల హైస్కూల్‌లో 1987లో 7వ తరగతి కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. 37 ఏళ్ల తరువాత కలుసుకోవడంతో ఒకరొనొకరు పరిచయం చేసుకొని, బాగోగులు తెలుసుకుని, నాటి స్మృతులను గుర్తు చేసుకొని సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. మంజరిహుండ్ విశ్రాంత ఉపాధ్యాయురాలు మేరమ్మ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజ స్థాపనకు పోరాడదాం

నంద్యాల(న్యూటౌన్): శాస్త్రీయ విద్య, సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి రాంబాబు అన్నారు. ఆదివారం పట్టణంలో జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మౌనిక, స్వాతి, లావణ్య, అనూష పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక అర్చనలు

నంద్యాల(వ్యవసాయం): శ్రీరామ నవరాత్రులను పురస్కరించుకొని సంజీవనగర్ రామాలయంలో ఆదివారం సామూహిక శ్రీరామ సహస్ర నామార్చనలు శ్రీభగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేపట్టారు.

పైలా వాసుదేవరావుకు నివాళి

నంద్యాల(న్యూటౌన్): కమ్యూనిస్టు విలువలకు, ఆదర్శాలకు నిలువెత్తు దర్పణం పైలా వాసుదేవరావు అని నాయకులు కొనియాడారు. ఆదివారం ఆయన వర్ధంతి సందర్భంగా స్థానిక సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో చౌడప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యదర్శి శంకర్ మాట్లాడారు.

మినహాయింపు ఇవ్వాలి

నంద్యాల(న్యూటౌన్): వివిధ సమస్యలపై బాధపడుతున్న ఉపాధ్యాయులకు, 40శాతం పైబడిన దివ్యాంగులకు సాధారణ ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని పీఆర్టీయూ జిల్లా సెక్రటరీ భాస్కరరెడ్డి, అధ్యక్షుడు రామపక్కీర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఆదివారం జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.





రుద్రవరంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు, శిరివెళ్లలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు

ఓటమి భయంతోనే జగనన్నపై దాడి

- నియోజకవర్గ వ్యాప్తంగా వెల్లువెత్తిన ఆగ్రహం
- నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



ఉయ్యాలవాడలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఎంపీ పోచా, ఎమ్మెల్యే గంగుల, నాయకులు, కార్యకర్తలు

ఉయ్యాలవాడ : ఓటమి భయంతో.. తెలుగుదేశం పార్టీ అధినేత ఆదేశాలతోనే సీఎం జగన్‌పై దాడి జరిగిందని, వైఎస్సార్‌సీపీ నాయకులు తిరగబడితే టీడీపీ నాయకులు రోడ్లపై తిరగగలరా అని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక బస్టాండ్ ఆవరణలో.. శనివారం విజయవాడలో మేమంతా సిద్ధం బస్సుయాత్రలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తూ నాయకులు, కార్యకర్తలతో కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ 58 నెలలుగా జగనన్న చేపట్టిన సంక్షేమ, అభివృద్ధిని చూసి వారికి భయం పట్టుకుందన్నారు. మళ్లీ జగనే ముఖ్యమంత్రి అవడం ఖాయంగా భావించిన చంద్రబాబు బహిరంగ సమావేశంలో జగన్‌పై రాళ్లతో దాడి చేయాలని పిలుపునివ్వడంతో ఆ పార్టీ కార్యకర్తలు దాడి చేశారన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు హేయమైన చర్యగా అభిప్రాయపడ్డారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలే వారికి బుద్ధి చెబుతారన్నారు. ఐడీసీ చైర్మన్ కర్రా గిరిజారెడ్డి, పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఇక్బాల్‌బాషా, పార్టీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, రైతు సలహా మండలి చైర్మన్ పోచా రాధాకృష్ణారెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ గజ్జెల కృష్ణారెడ్డి, నాయకులు పల్లె సుబ్బారెడ్డి, ఎగ్గోని వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ మేకల ఓబులేస్, ఎంపీటీసీ సభ్యులు గగ్గిర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దాడి పిరికిపంద చర్య

దొర్నిపాడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి పిరికిపంద చర్య అని దొర్నిపాడు సొసైటీ చైర్మన్ భూమా చెంచిరెడ్డి అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బస్సుయాత్రకు పెరుగుతున్న ఆదరణను చూసి కూటమి ఇలాంటి చెత్తపనులకు పాల్పడుతుందని మండిపడ్డారు.

శిరివెళ్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై విజయవాడలో దాడికి నిరసనగా మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఆదివారం నిరసనకు దిగారు. నల్ల బాడ్జీలు ధరించి శాంతియుతంగా కటిక సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. స్టేట్ అకాడమీ డైరెక్టర్ హఫీజ్ మాట్లాడుతూ బస్సు యాత్ర విజయవంతం కావడం, విజయవాడలో ప్రజల నుంచి విశేష స్పందన లభించడాన్ని ఓర్వలేకనే టీడీపీ వర్గీయులు దాడికి పాల్పడ్డారన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్‌బేగం, ఎంపీపీ నాయక్ వసీం, ఉప సర్పంచు ఇంతియాజ్, వంకదార సముద్రాల సత్యనారాయణ శ్రేష్టి, పెద్దన్న పాల్గొన్నారు.

రుద్రవరం: మేమంతా సిద్ధం బస్సుయాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై టీడీపీ వర్గీయులు దాడికి పాల్పడటం సిగ్గుచేటని ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి మండిపడ్డారు. విజయవాడలో శనివారం రాత్రి జగనన్నపై దుండగులు దాడికి పాల్పడటం ప్రతిపక్షాలచర్య అన్నారు. ఘటనను నిరసిస్తూ ఆదివారం స్థానిక అమ్మవారిశాల సెంటర్‌లో వైస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలతో కలిసి నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. పార్టీ మండల అధ్యక్షుడు ప్రసాదరెడ్డి, కన్వీనర్ పాణ్యం నాగేష్,ఎంపీటీసీ కిరణ్, కోటకొండ సర్పంచు డేగాని వెంకటేష్, నాయకులు కొల్లం పుల్లయ్య,తెలుగు బాబు, డిష్ భాస్కర్,రామచంద్రుడు,కేసీ నరసింహులు, లక్ష్మీరెడ్డి, కృష్ణమూర్తి, నరసింహుడు, సుధాకర్, హరినారాయణ, నాగముని, జయరాముడు, పవన్, ముజూర్,శివరాం, రవి, వెంకటసుబ్బయ్య,బాలచంద్రుడు ఉన్నారు.



సీఐకి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

నంద్యాల(న్యూటౌన్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై దాడి చేయడం హేయమైన చర్య అని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రీజనల్ కో ఆర్డినేటర్ సాయిరాంరెడ్డి అన్నారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదివారం టూటౌన్ సీఐకి వినతి పత్రం అందజేశారు. శ్రీరాములు, ప్రవీణ్, యువరాజు పాల్గొన్నారు.

జగనన్నపై దాడి హేయం



నంద్యాలలోని గాంధీచౌక్‌లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, వైఎస్సార్‌సీపీ నాయకులు

నంద్యాల అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విజయవాడలో జరిగిన దాడి హేయమైన చర్యని రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ జయభారత్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కల్లూరి రామలింగారెడ్డి ఆదివారం సాయంత్రం ఓ ప్రకటనలో ఖండించారు.

ఆళ్లగడ్డ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల నుంచి వస్తున్న విశేష ఆదరణను చూసి ఓర్వలేకనే దాడులకు తెగబడ్డారని రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాళ్లదాడికి నిరసనగా ఆదివారం పట్టణంలో భారీ నిరసన చేపట్టారు. స్థానిక ప్రభుత్వ అతిథిగృహం నుంచి నాలుగు రోడ్ల కూడలి మీదుగా కోవెలకుంట రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్‌రసూల్ ఉన్నారు.



ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో..



బొమ్మలసత్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేస్తున్న మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి



బార్ అసోసియేషన్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

అంబేడ్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

ఆళ్లగడ్డ: అంబేడ్కర్ ఆశయాలు జాతికి స్ఫూర్తిదాయకమని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ జయంతిని ఆదివారం నియోజకవర్గంలో నిర్వహించారు. ఉయ్యాలవాడ మండలం పెద్దయమ్మనూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐడీసీ చైర్మన్ కర్ర గిరిజతో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేశారు. వారు మాట్లాడుతూ పటిష్టమైన రాజ్యాంగాన్ని రూపొందించి దేశానికి అందించిన గొప్ప వ్యక్తి అంబేడ్కర్ అని కొనియాడారు.

రుద్రవరం :మండల కేంద్రంలో ఆదివారం అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. మాల మహాసేన మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, తాలూకా అధ్యక్షుడు గుర్రం ప్రభాకర్, వివిధ గ్రామాల నాయకులు గోస స్వామిదాస్, టైలర్ బుట్టి గుర్రప్ప, చంటి, నరసింహుడు,ఓబులేసు, బిల్ల లాజరస్,బ్రహ్మం తదితరులు స్థానిక అమ్మవారిశాల సెంటర్‌లో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

దొర్నిపాడు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం అన్ని గ్రామ సచివాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం,ఇ ఆయన సేవలను కొనియాడారు. సర్పంచ్ శివరామిరెడ్డి, ఉప సర్పంచ్ మహేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

నంద్యాల: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ సూచించిన మార్గ నిర్దేశాలను అనుసరిస్తూ రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పనులు చేసి ప్రగతి పథం వైపు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముందుకు నడిపించారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా పేర్కొన్నారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ జయంతిని సందర్భంగా పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిసా, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు గంగిశెట్టి శ్రీధర్, పంషావలి, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్ రాష్ట్ర ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డితో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీ పోచా, ఎమ్మెల్యే గంగుల



అంబేడ్కర్ విగ్రహానికి నివాళ్ళర్పిస్తున్న ఎమ్మెల్యే శిల్పారవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా

నంద్యాల(న్యూటౌన్)/(అర్బన్)/(వ్యవసాయం)/(సిటీ): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఆదివారం నంద్యాల నియోజకవర్గంలో నిర్వహించారు. అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గోర్ల జయకృష్ణ, ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో, బొమ్మలసత్రం, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నిరంజన్‌రెడ్డి, సోషల్ వేల్ఫేర్ ఆఫీసర్ చింతామణి, - ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సౌభాగ్యం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతలమోహన్‌రావు, పట్టణ అధ్యక్షుడు చింతలయ్య, డీజేబుల్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మస్తాన్‌వలి,



నివాళ్ళర్పిస్తున్న జిల్లా ఫైర్ ఆఫీసర్

ఆత్మీయ ఫౌండేషన్ అధ్యక్షురాలు స్వాతి, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బన్న, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్, స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మౌలాలి, రాష్ట్ర సహ అధ్యక్షుడు శివశంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భాస్కరరెడ్డి, రామపక్కీర్ రెడ్డి, సీపీఐ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. చాపిరేవుల గ్రామంలో అంబేడ్కర్ చిత్రపటాన్ని ఊరేగించారు. గోస్పాడు పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయరావు ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

రుద్రవరం: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘతం కలిగిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని శిరివెళ్ల సీఐ చంద్రబాబు,రుద్రవరం ఎస్‌ఐ నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో వారు ఆదివారం బీఎస్ఎఫ్ బలగాలతో మండలంలోని చిన్నకంబలూరు,ఎల్లావత్తుల, టీ.కొట్టాల, శ్రీరంగాపురం, డీ.కొట్టాల, గోనంపల్లె, అప్పనపల్లె తదితర గ్రామాల్లో కవా తు నిర్వహించారు. అలాగే రుద్రవరం పోలీస్ స్టేషన్ వద్ద వివిధ రకాల నేరాలు,బైండోవర్ కేసులకు చెందిన వారు, బెల్ట్ షాపుల నిర్వాహకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఓటర్లను భయబ్రాంతులకు గురి చేయడం, ఘర్షణలు, అల్లర్లకు పాల్పడితే చట్ట పరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



రుద్రవరంలో నేరస్తులకు కౌన్సెలింగ్ ఇస్తున్న శిరివెళ్ల సీఐ

టీడీపీ మోసపూరిత మాటలు నమ్మకండి



పెద్దయమ్మనూరులో మాజీ సర్పంచ్ (టీడీపీ) కుటుంబ సభ్యులను ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీ పోచా, ఎమ్మెల్యే గంగుల

ఉయ్యాలవాడ : తెలుగుదేశం పార్టీ మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బ్రిజేంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దయమ్మనూరు, ఉయ్యాలవాడ గ్రామాల్లో రాష్ట్ర ఐడీసీ చైర్‌పర్సన్ కర్రాగిరిజారెడ్డి, వైఎస్సార్‌సీపీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి ఇక్బాల్‌బాషాతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.వారు మాట్లాడుతూ టీడీపీ నాయకులు స్వార్థ రాజకీయాలకు చిరునామాగా అభివర్ణించారు. చంద్రబాబునాయుడు హయాంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం గురించి పట్టించుకోలేదన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మా ఇద్దరిని ఎంపీ, ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కసాని పుణ్యలక్ష్మీదేవి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గజ్జెల కృష్ణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు పోచా వెంకటరెడ్డి, పల్లె మహేశ్వరరెడ్డి, బుడ్డా విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బాలిరెడ్డి, గగ్గిర వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు మేకల ఓబులేస్, పల్లె గురుప్రసాద్‌రెడ్డి, నాయకులు కసాని రవీంద్రారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పల్లె సుబ్బారెడ్డి, ఆరికట్ల శివరామకృష్ణారెడ్డి, కూలూరు రామకృష్ణారెడ్డి, పోచా రాదాకృష్ణారెడ్డి, దండే పార్థసారధిరెడ్డి, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, బుడ్డా ఈశ్వరరెడ్డి, తరిగోపుల ప్రసాద్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ లాలమ్మగారి హుసేనయ్య, ముసాని శివానందరెడ్డి పాల్గొన్నారు. అనంతరం హరివరం గ్రామ ఉప సర్పంచ్ ఎర్రి శ్రీనివాసరెడ్డిని పరామర్శించారు. గత నెల ప్రమాదవశాత్తు కిందపడి గాయాలై వైద్యం పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

మరింత అభివృద్ధికి మరో అవకాశం ఇవ్వండి



పట్టణంలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే శిల్పారవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా

నంద్యాల అర్బన్: 58 నెలల పాలనలో నియోజకవర్గంలో కోట్ల రూపాయల వ్యయంతో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేపట్టామని, మరింత అభివృద్ధి చేయడానికి మరో అవకాశం ఇవ్వాలని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి కోరారు. ఆదివారం సాయంత్రం మండలంలోని పుసులూరు, బ్రాహ్మణపల్లె గ్రామాల్లో మాజీ వైస్ ఎంపీపీ, అడ్వకేట్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యతనిచ్చిందన్నారు. ఉత్తుత్తి హామీలతో వస్తున్న టీడీపీ నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నంద్యాల పార్లమెంటు అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి అయిన తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరోసారి గెలిపించాలని అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పోచా జనార్థన్‌రెడ్డి, ఎంపీపీ ప్రభాకర్, గ్రామ సర్పంచ్ పుష్పావతి, ఎంపీటీసీ సుదర్శన్‌రెడ్డి, సూరజ్ రామిరెడ్డి, ప్రద్యుమ్నారెడ్డి, తేజారెడ్డి, రామసుబ్బయ్య, సుధాకర్‌రెడ్డి, పుల్లయ్య, సుదేంద్ర, భూపాల్, రవిరెడ్డి, హుసేన్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్‌రెడ్డి, పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

నంద్యాల(వ్యవసాయం): ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మాజీ ఏపీపీఎస్సీ మెంబర్ డాక్టర్ నౌమాన్ కోరారు. ఆదివారం పట్టణంలోని మాల్దారి పేట, నడిగడ్డ వీధుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్‌పై దాడి చేయడం హేయమైన చర్య అని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్లు సాదిక్‌బాషా, ఆరీఫ్‌నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, మాజీ కౌన్సిలర్లు పడగండ్ల సుబ్రహ్మణ్యం, జాకీర్ హుస్సేన్, జేసీఎస్ కన్వీనర్లు సలాం ముల్లా, దాల్‌మిల్ అమీర్, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, ముస్లిం మైనారిటీ సెక్రటరీ పైలెట్, నాయకులు జావీద్, హోటల్ జాకీర్, ఆలియా భాయ్, యూనస్, మాజీ కౌన్సిలర్ గోరె భాయ్, అబ్దుల్లా ఖమ్మం జాకీర్ యూనస్, ఇలాకతాలి, దాదా, చాందబీ, ఎన్టీఆర్ షాదీ ఖానా చైర్మన్ అబ్దుల్ ఆసిఫ్, సచివాలయ కన్వీనర్స్ షేక్ లాల్ బాషా, తొట్టి సద్దాం, హుసేన్, షేక్ రిజ్వానా, బూత్ కన్వీనర్లు హుసేన్, జుబేర్ హుసేన్ ఖాన్, షేక్ రియాజ్, సమీర్, షేక్ కరీముల్లా వాలీబాషా, షేక్ నయుం, వాహీద్ నాయక్, అబ్దుల్ కలాం, ఇషక్ నాయక్, నసీర్, బాబు, ఖాదర్ వలీ పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

అభివృద్ధి చేశాం.. మళ్లీ ఆదరించండి

చాగలమర్రి: ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని ఐదేళ్ల అన్ని విధాల అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డిని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ ఆదరించాలని గంగుల సారికా రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని నేలంపాడు, ఆవులపల్లె, బ్రాహ్మణపల్లె గ్రామాల్లో సర్పంచ్ నేట్ల మహేశ్వరి, శ్రీనివాసులరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డితో కలసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ జగనన్న చేపట్టిన బస్సుయాత్రకు వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేకనే టీడీపీ అల్లరిమూకలు విజయవాడలో దాడి చేశారన్నారు. ప్రజా క్షేత్రంలోకెళ్లి ప్రజల మనస్సులు చూరగొని ఓట్లు వేయించుకోవాలి కానీ, దాడులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. ఎంపీపీ వీరభద్రుడు, సర్పంచ్‌లు గోవిందయ్య, జ్యోతీశ్వరరెడ్డి, ఉప సర్పంచ్ వెంకటసుబ్బారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి వెంకటరమణ, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జి.గణేష్‌రెడ్డి, మజీ సర్పంచ్‌లు రమణారెడ్డి, రామకృష్ణారెడ్డి, బాబు, నాగేశ్వరరావు యాదవ్, హరినాథ్‌రెడ్డి, జయరామిరెడ్డి, వెంకటన్న, రవి, ఏసు, చిన్న శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

శిరివెళ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసేవే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సతీమణి గంగుల సారికారెడ్డి అన్నారు. ఆదివారం మోత్కులపల్లెలో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ పాలనలోనే మోత్కలపల్లె ప్రత్యేక గ్రామ పంచాయతీగా మార్పు చెందిందన్నారు. గ్రామంలోని 132 మంది పొదుపు మహిళలకు రూ. 35.56 లక్షల రుణమాఫీ చేశారన్నారు. రూ.17 లక్షలతో ఎస్సీ, బీసీ కాలనీల్లో సిమెంట్ రోడ్లు, రూ.20 లక్షలతో చిన్న వాగుపై కల్వర్టు, రూ.6.78 కోట్లతో దీబగుంట్ల నుంచి గ్రామం మీదుగా గంగవరం వరకు తారురోడ్డు నిర్మించారని వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు ఇందూరు ప్రతాపరెడ్డి, ఉప సర్పంచు లక్ష్మీదేవి, నాయకులు రమణారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మహేశ్వరరెడ్డి, నాగరాజు, వెంకట సుబ్బయ్య, శ్రీనివాసులు, బాలస్వామి, జోజప్ప, మేర్వ నాగభూషణం రెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.



బ్రాహ్మణపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న గంగుల సారికారెడ్డి

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

నంద్యాల: పట్టణంలోని చాంద్ బాడ, ముల్లాపేటలకు చెందిన అమీర్, సోహెబ్, సాజిద్, మహమ్మద్, అలీ, సుభాన్, ఖలీల్, అక్బర్‌లతో పాటు మరో 20కుటుంబాలు మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. అలాగే 12వ వార్డులో కిశోర్, పవన్, సలీమ్‌లతో పాటు 50మంది ముస్లిం మైనార్టీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు.





మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన చాంద్‌బాడ, 12వ వార్డు టీడీపీ నాయకులు